క్లుప్తంగా

నేడు మండల సర్వసభ్య సమావేశం

దొనకొండ: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వి.వసంతరావునాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొనాలని, అధికారులు సమగ్ర సమాచారంతో హాజరుకావాలని ఎంపీడీఓ తెలిపారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

కొనకనమిట్ల: మండలంలోని గొట్లగట్టు గ్రామ సచివాలయ పరిధిలోని నాయుడుపేట ఎస్సీ కాలనీ, నాయుడుపేట గ్రామంలో మంగళవారం సాయంత్రం 4 గంటలకు ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మోరా శంకర్‌రెడ్డి తెలిపారు.

ఏఐసీసీ ఏపీ జనరల్ సెక్రటరీగా పుట్లూరి

కురిచేడు: ఏఐసీసీ ఏపీ జనరల్ సెక్రటరీగా దర్శికి చెందిన పుట్లూరి కొండారెడ్డిని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నియమించినట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆటోను ఢీకొన్న కారు


సంఘటనా స్థలంలో ఉన్న కారు, ఆటో

కంభం: కార్గో సామగ్రితో వెళ్తున్న ఆటోను కారు ఢీకొట్టిన సంఘటన సోమవారం ఉదయం స్థానిక హైవేపై చోటుచేసుకుంది. వివరాలు.. కార్గో సర్వీస్ ఆటో సామగ్రితో వెళ్తూ.. హైవే రోడ్డుపై డివైడర్ సమీపంలో మలుపు తిరుగుతున్న సమయంలో వెనుక నుంచి వస్తున్న కారు ఢీకొట్టింది. దీంతో ఆటో బోల్తాపడి ముందు భాగం దెబ్బతినగా, కారు కూడా నుజ్జయింది. ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

గిద్దలూరు రూరల్: రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎంపీపీ కడప లక్ష్మీ అన్నారు. పట్టణంలోని మార్కెట్ యార్డు ఆవరణలో రైతులకు సోమవారం శనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు రైతుల సంక్షేమం కోసం జగనన్న ప్రభుత్వం అనేక పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, ఏఓలు విజయభాస్కర్‌రెడ్డి, రాజేశ్వరి, వైస్ చైర్మన్ ఆర్.డి. రామక్రిష్ణ, మాజీ ఎంపీపీ కడప వంశీధరరెడ్డి, రైతుభరోసాకేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యం

తాళ్లూరు (ముండ్లమూరు): చిరుధాన్యాల వాడకంతో ప్రజలకు మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి తెలిపారు. ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా ఆహార ఉత్పత్తుల తయారీపై సోమవారం తాళ్లూరులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఓ బి.ప్రసాదరావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి, వైస్ ఎంపీపీ వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ చార్లెస్ సర్జన్, వైద్యాధికారి ఖాదర్‌బీ, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

నీటిని తరలించే వారిపై చర్యలు తీసుకోవాలి

పెద్దారవీడు: ప్రభుత్వ నీటి కుంటల్లో అక్రమంగా ఆయిల్ ఇంజన్ ద్వారా నీటిని తరలించే వారిపై చర్యలు తీసుకోవాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘ జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు, వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు దగ్గుబాటి సోమయ్య డిమాండ్ చేశారు. గొర్రెల మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట కాపర్లతో సోమవారం ధర్నా చేశారు.

జగజ్జననీ పాహిమాం


గిద్దలూరు అమ్మవారిశాలలో పార్వతీదేవి అలంకరణలో అమ్మవారు


కంభంలో అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారు


మార్కాపురం ప్రసన్న వెంకటేశ్వర ఆలయంలో ధాన్యలక్ష్మిగా..


నాగేళ్లముడుపులో ప్రత్యేక అలంకరణలో పర్వతవర్ధిని


కురిచేడు: అన్నపూర్ణాదేవిగా వాసవీ కన్యకాపరమేశ్వరీదేవి


దొనకొండలో వేదగాయత్రి అలంకరణలో ఈశ్వరీదేవి


పెద్దారవీడులో క్షీరసాగరకన్య అలంకారంలో అమ్మవారు


గొట్లగట్టు రామాలయంలో..

యర్రగొండపాలెం: శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు భక్తులకు పార్వతీదేవి అలంకరణలో దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళా భక్తులు పాల్గొని శివ పంచాక్షరి పారాయణం పఠించారు. ఆలయంలో అను నిత్యం జరుగు ధూప, దీప, నైవేద్యం కోసం శాశ్వత ఉభయానికి గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు సహకరిస్తున్నారని దేవస్థానం కమిటీ తెలిపింది. ఆలయ ప్రధాన అర్చకులు రెంటచింతల శ్రీరామచంద్రమూర్తి వాసవీ అమ్మవారికి పార్వతీదేవి అలంకరణచేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సూరె వెంకట ప్రసాద్, గుర్రం కృష్ణమూర్తి ఆలయ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

రాజరాజేశ్వరీదేవి అలంకారంలో వాసవీమాత

పెద్దదోర్నాల: దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు పలు దేవాలయాల్లో గణపతి పూజతో వైభవంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలో వెలసిన వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయంలో అమ్మవారి మూల వీరాట్‌కు మహిళా భక్తులు ఆవుపాలతో అభిషేకం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు బెదరె రాంప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో అమ్మవారిని పసిడి ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. సోమవారం రాత్రి రాజరాజేశ్వరిదేవి అలంకారంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శరన్నవరాత్ర మహోత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవారికి లక్ష కుంకుమార్చన తదితర కార్యక్రమాలను ఆలయ ఉత్సవాలను ఆలయ ప్రధాన అర్చకులు కొండవీటి సుదర్శనాచార్యులు నిర్వహించారు.

వేదగాయత్రిగా దర్శనమిచ్చిన ఈశ్వరీదేవి

దొనకొండ: దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా స్థానిక ఆనంద ఆశ్రమంలో సోమవారం 2వ రోజు వేద గాయత్రీదేవిగా ఈశ్వరీదేవి దర్శనమిచ్చారు. 3వ రోజు అన్నపూర్ణగా దర్శనం ఇవ్వనున్నట్లు ఆలయ ధర్మకర్త భైరవానందస్వామి తెలిపారు.

గిద్దలూరు రూరల్: దసర శరన్నవరాత్రుల మహోత్సవంలో భాగంగా పట్టణంలోని వాసవీ కన్యాకా పరమేశ్వరి అమ్మవారిశాలలో అమ్మవారు సోమవారం భక్తులకు పార్వతీదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. అద్దాలమండపంలోని అమ్మవారిని ప్రత్యేక ఊయలలో ఉంచి పూజలు చేశారు. వీరన్న బావి సమీపంలోని కాళికాంబ ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. నల్లబండ బజారులోని దుర్గామల్లేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారిని బాలాత్రిపురసుందరీదేవిగా అలంకరించారు. నరవ రోడ్డులోని కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాశినాయన కుంటలో ఉన్న గాయత్రి మాత ఆలయంలో గాయత్రిపరివార్‌వారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బేస్తవారిపేట: స్థానిక వాసవీకన్యకా పరమేశ్వరీదేవి ఆలయంలో అమ్మవారిని సోమవారం భువనేశ్వరీదేవిగా అలంకరించారు. లలితాంబికా ఆలయంలో అమ్మవారిని బ్రహ్మచారిణి, గొట్లమిండ్ల సమీపంలోని కోట సత్యమాంబదేవిని అంబా భవానీదేవిగా, సోమవారిపేటలోని చౌడేశ్వరీదేవిని గాయత్రీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

కంభం: దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా సోమవారం స్థానిక అమ్మవారిశాలలో అమ్మవారు అన్నపూర్ణదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం కలశాలతో గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయం వద్ద రాత్రికి మంజునాథ ఆర్కెస్ట్రా ఒంగోలు వారిచే పాటకచేరి ఏర్పాటు చేసారు.

ఆదిలక్ష్మిగా రాజ్యలక్ష్మి అమ్మవారు

మార్కాపురం టౌన్: దసరా నవరాత్రుల్లో భాగంగా పట్టణంలోని లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో రాజ్యలక్ష్మి అమ్మవారు ఆదిలక్ష్మిగా, వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో వాసవీమాత సావిత్రిదేవిగా, ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారు ధాన్యలక్ష్మిగా, బంగారమ్మ దేవాలయంలో గాయత్రీదేవిగా, మార్కండేశ్వరస్వామి దేవస్థానంలో జగదాంబదేవి అమ్మవారు బ్రహ్మచారిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేశారు. పెనుగొండ కేశవరావు, గుంటక సుబ్బారెడ్డిలతోపాటు కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. జొన్నబొట్ల రాముశర్మ, గుంటక సుబ్బారెడ్డి, గ్రంధే సురేంద్రనాథ్ బాబు దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈనెల 20న మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కొనకనమిట్ల: మండలంలోని గొట్లగట్టు, పెదారికట్ల, రేగడపల్లి, కొనకనమిట్ల రామదూతక్షేత్రం ఆలయాల్లో దసరా మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. గొట్లగట్టు రామాలయం, పెదారికట్ల శివాలయం, మహాలక్ష్మమ్మదేవాలయం, రేగడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయం, కొనకనమిట్ల రామదూతక్షేత్రంలలో శ్రీవాసవీకన్యకాపరమేశ్వరి అమ్మవారు బాలత్రిపుర సుందరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉభయదాతలు, భక్తులు విశేష పూజలు నిర్వహించారు.

తర్లుపాడు: మండలంలోని నాగేళ్లముడుపులో పర్వతవర్ధినీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనువంశిక ధర్మకర్తలు శేషఫణి శర్మ, ప్రసాద్ శర్మ, యాగ్నికులు జగదీష్‌కుమార్ శర్మ, పవన్‌కుమార్ శర్మ,శివకుమార్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. కేతగుడిపి గంగాపార్వతీ సమేత కేదారేశ్వర స్వామి ఆలయంలో సోమవారం పార్వతీ అమ్మవారిని అర్చకులు రాము, రాఘవ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు.

అన్నపూర్ణ అలంకరణలో అమ్మవారు

కురిచేడు: దేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా రెండోరోజైన సోమవారం అమ్మవారు అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక శ్రీ జ్ఞానప్రసూనాంబాసమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో జ్ఞానప్రసూనాంబ, వాసవీ కన్యకాపరమేశ్వరీదేవి అమ్మవార్లు అన్నపూర్ణ అలంకరణలో పూజలందుకున్నారు. స్థానిక పీహెచ్‌సీ ఎదురుగా గల వీధిలో ఉన్న పెద్దమ్మ తల్లి గాయత్రీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం, సాయంత్రం అమ్మవారికి కుంకుమార్చన చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.


యర్రగొండపాలెం ఆలయంలో పంచాక్షరి పారాయణం పఠిస్తున్న మహిళా భక్తులు

క్షీరసాగరకన్య అలంకరణలో అమ్మవారు

పెద్దారవీడు: విజయదశమి శరన్నవరాత్రి వేడుకలను పురష్కరించుకొని మండలంలో రాజంపల్లె గ్రామంలో వెలసిన శ్రీ గొర్రాలికొండ తిరుమలనాథస్వామి ఆలయంలో రెండో రోజు రాజ్యలక్ష్మి అమ్మవారు క్షీరసాగరకన్య అలంకరణలో భక్తులకు సోమవారం దర్శనమించారు. అర్చకులు భవానిప్రసాద్ ఆధ్వర్యంలో అమ్మవారికి పట్టువస్త్రాలు, ఆభరణాలు, పూలమాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఉభయదాతలుగా కాకతీయ కమ్మ అన్నసత్రం సభ్యులు వ్యవహరించారు.

ప్రజారోగ్యానికి జగనన్న భరోసా


మాల్యవంతునిపాడులో వృద్ధురాలికి కళ్లజోడును అందిస్తున్న కేపీ నాగార్జునరెడ్డి


తాళ్లూరులో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీ, అధికారులు


ఎల్‌కోటలో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

మార్కాపురం రూరల్: మండలంలోని మాల్యవంతునిపాడు గ్రామంలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో తిప్పాయిపాలెం మెడికల్ ఆఫీసర్ రోహిత్‌నాయక్, విష్ణు, ఎంపీడీఓ తోట చందన, ఈఓఆర్‌డీ రామ్మోహన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఆదిమూలపు వినయ్‌తేజ, కొండేపల్లి ఎంపీటీసీ కుందురు మల్లారెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు గాయం నాగేంద్రరెడ్డి పాల్గొన్నారు.

పొదిలి: పొదిలి ఐదో సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ డానియేల్ జోసెఫ్, హెల్త్ సూపర్‌వైజర్ నారు శ్రీనివాసరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మారుతీరావు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష నిరంతర ప్రక్రియ

కురిచేడు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిరంతర ప్రక్రియగా మారిందని జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని పడమరవీరాయపాలెం గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బి.శంకరరావు, గ్రామ సర్పంచ్ బొరిగర్ల శివలక్ష్మి, వైద్యాధికారి పీ ప్రవీణ్, ఏఎంసీ వైస్ చైర్మన్, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె గంగయ్య, ఎంపీటీసీ తాళ్లూరి నరసమ్మ, సొసైటీ ప్రెసిడెంట్ మానం కోటయ్య పాల్గొన్నారు.

ఉమామహేశ్వరపురంలో...

ముండ్లమూరు: మండలంలోని ఉమామహేశ్వరపురంలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఎంపీపీ సుంకర సునీతాబ్రహ్మారెడ్డి పాల్గొని మాట్లాడారు. 325 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. 95 మందికి కంటి పరీక్షలు చేసి 35 మందికి కళ్లజోళ్లు అందజేశారు. జేసీఎస్ మండల కన్వీనర్ మేడికొండ జయంతి, వైస్ ఎంపీపీ వేముల పద్మాజానకిరామయ్య, సర్పంచ్ వేముల పద్మావతిశ్రీనివాసరావు, వైద్యాధికారి మధుశంకర్ పాల్గొన్నారు.


పెద్దదోర్నాల మండలం అయినముక్కలలో...

చందవరంలో...

దొనకొండ: మండలంలోని చందవరం గ్రామంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారి ఎం.సునీత పర్యవేక్షణలో సుమారు 350 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎంపీడీఓ వి.వసంతరావునాయక్, సర్పంచ్ వజ్రగిరి రాణి సొలోమన్, ఎంపీటీసీ బండారు రాజు, వైస్ సర్పంచ్ డి.చెంచిరెడ్డి పాల్గొన్నారు.

తాళ్లూరులో...

తాళ్లూరు (ముండ్లమూరు): తాళ్లూరు-2 సచివాలయం పరిధిలో సోమవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఐ.వెంకటేశ్వరరెడ్డి పాల్గొని మాట్లాడారు. 385 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. 140 మందికి కంటి పరీక్షలు నిర్వహించి పది మందికి కళ్లజోళ్లు అందజేశారు.జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, సర్పంచ్ చార్లెస్ సర్జన్, పార్టీ మండల అధ్యక్షుడు తూము వెంకటసుబ్బారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు కరిముల్లా, సర్పంచ్‌లు పోశం సుమలతాశ్రీకాంత్ రెడ్డి, వలి, ఎంఈఓ సుబ్బయ్య, వైద్యాధికారులు ఖాదర్‌మస్తాన్ బీ, అరుణకుమారి, ప్రణవి, మౌనిక పాల్గొన్నారు.

పేదలకు ఉచిత వైద్యం

పెద్దదోర్నాల: పేదలకు మెరుగైన వైద్యం ఉచితంగా అందించటమే జగనన్న సురక్ష ధ్యేయమని మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంటా రమణారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని అయినముక్కలలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ చిత్తూరి హారిక, తహశీల్దార్ వేణుగోపాలరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దర్శనం నాగయ్యలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ ఆరోగ్య భద్రత

గిద్దలూరు రూరల్: జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రతి ఒక్కరికి ఆరోగ్య భద్రత లభిస్తుందని ఎంపీపీ కడప లక్ష్మీ అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా సోమవారం మండలంలోని గడికోటలో వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటా సర్వే చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కంటి పథకం కింద లబ్ధిదారులకు కంటి అద్దాలు పంపిణీ చేశారు. డాక్టర్లు రసూల్, సుమన్, మానస, దివ్య, వైస్ గ్రామ సర్పంచి సారె శివయ్య, ఎంపీటీసీ పిడుగు శ్రీనివాసరెడ్డి, ఈఓఆర్డీ చెన్నారావు పాల్గొన్నారు.

బేస్తవారిపేట: మండలంలోని నేకునాంబాద్‌లో జగనన్న వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో వైద్య నిపుణులు డాక్టర్ వికాష్, మహబూబ్‌వలి, పృథ్వీరాజ్, కవిత ఆధ్వర్యంలో 419 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. తహసీల్దార్ వరప్రసాద్, ఎంపీడీఓ పార్వతి, సర్పంచ్ ఆర్లగడ్డ దానమ్మ, పీహెచ్‌సీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కంభం: మండలంలోని ఎల్‌కోటలో సోమవారం జగనన్న ఆరోగ్యసురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. స్పెషలిస్టు వైద్యులు డాక్టర్ రమేష్, డాక్టర్ కావ్య, డాక్టర్ లక్ష్మి పూజిత, డాక్టర్ బాలక్రిష్ణమూర్తిలు వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవలందించారు. అవసరమైన వారికి పరీక్షలు చేసి మందులు అందజేశారు. సర్పంచ్ మహ్మద్ బాష, వైస్ ఎంపీపీ రామ్మూర్తి, ఏఓ మస్తాన్‌వలి, తహశీల్దార్ శైలేంద్రకుమార్, ఎంపీటీసీ రవీంద్రనాథ్, ఈఓపీఆర్డీ విజయలక్ష్మి, ఆర్ఐ శ్రీను, కోఆప్షన్ సభ్యుడు సలీం పాల్గొన్నారు.

ఆలయ గోపురాల ద్వారబంధాలకు ప్రత్యేక పూజలు


పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

మార్కాపురం: శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థానంలో నూతనంగా నిర్మిస్తున్న రాజగోపురాల ద్వారబంధాలకు ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ద్వారబంధాలకు పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పెనుగొండ కేశవరావు, మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, ఈఓ శ్రీనివాసరెడ్డి, ధర్మకర్తలు పాల్గొన్నారు.

సప్లయ్ చానల్ ఆధునికీకరణ పనులు ప్రారంభం

మార్కాపురం టౌన్: మార్కాపురం పట్టణంలోని 4, 8 వార్డుల్లో చెరువు నుంచి అలుగు ద్వారా పంట పొలాలకు వెళ్లే కాలువలో చెత్తా చెదారం పేరుకుపోయింది. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డిని కాలువ సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరారు. ఈ నేపథ్యంలో సోమవారం సుమారు రూ.5 లక్షల అంచనా వ్యయంతో కాలువలోని చెత్తా చెదారాన్ని తొలగించే పనులు చేపట్టారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ దొడ్డా భాగ్యలక్ష్మి, డీఈ సుబానీ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఇచ్చిన హామీ నెరవేర్చినందుకు ఆ ప్రాంత ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజల అభ్యర్థన మేరకు సీసీ రోడ్డు ఏర్పాటు

యర్రగొండపాలెం: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఇటీవల స్థానిక రవీంద్ర వైద్యశాల వీధిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత ప్రజలు రోడ్డు పరిస్థితి బాగాలేని విషయం మంత్రి దృష్టికి తెచ్చారు. స్పందించిన మంత్రి సీసీ రోడ్డు ఏర్పాటు చేయిస్తానని మాట ఇచ్చారు. తాను ఇచ్చిన మాట ప్రకారం రూ.10 లక్షలు మంజూరు చేయించి సోమవారం రోడ్డుకు శ్రీకారం చుట్టారు. తమ వీధిలో సీసీ రోడ్డు వేసి ఆదుకున్న మంత్రి సురేష్‌కు ఆ ప్రాంతం ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. సీసీ రోడ్డు ఏర్పాటు చేసే కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, మండల అధ్యక్షుడు కొప్పర్తి ఓబులరెడ్డి, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఎం.ఆదిశేషు, సర్పంచ్ ఆర్.అరుణాబాయి, సచివాలయాల మండల కన్వీనర్ జబీవుల్లా పాల్గొన్నారు.


సీసీ రోడ్డు నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న నాయకులు